గౌ॥ దయార్థ హృదయులకు,

ప్రపంచంలోనే ఎక్కువగా వృద్ధులున్న దేశం మనది. 60% మంది కడు దారిద్ర్యంలో మగ్గుచున్నవారే. ఒక ప్రక్క అనారోగ్యం, మరోప్రక్క ఆకలి బాధలు వారిని నరకయాతనకు గురిచేస్తున్నాయి. జీవన పోరాటంలో ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని అలసిపోయి, చివరి రోజులలో పిడికెడు మెతుకులకోసం ఆత్మాభిమానాన్ని వదలి బిక్షాటన చేస్తున్నపుడు వారి బాధవర్ణనాతీతం. మనసున్న వారికి హృదయంలో బాధ కలుగుతుంది.

అలానే అల్లారు ముద్దుగా పెంచుకోవలసిన బాలలు నేడు కొంతమంది కనీసం తిండి, బట్ట , విద్య లేక ఆదరణ లేని వారై విజ్ఞానానికి దూరంగా ఎంగిలి విస్తరాకుల మధ్య మరియు రైల్వేఫ్లాట్‌ఫారములమీద, బస్టాండ్‌లలో ఆకతాయిలుగా తిరుగుతూ వారి జీవితాలను ఎండిన బ్రతుకులుగా మార్చుకుంటున్నారు. చివరకు వారు సంఘ వ్యతిరేకులుగా మారి బ్రతుకులీడుస్తున్నారు.

ఇలాంటి పరిస్థితులలో 2004 మార్చిలో " అమ్మ సేవాలనిలయం" అను స్వచ్ఛంధ సంస్థను స్థాపించడం జరిగినది. నేను యం.ఏ వరకు ఎన్నో కష్టాలు పడి చదివి, ఎంబ్రాయిడరి షాపు నడుపుకుంటూ 4 రికి పనిని కల్పిస్తూ నేను కూడా బ్రతుకుతున్నాను. నా సంపాదనలో కొంత భాగాన్ని ఈ సమాజ సేవకు సమర్పించుకొని కొందరికైనా సేవలు అందిస్తున్నాను. పది మంది పిల్లలను చేరదీసి వారిని బడిలో చేర్చి, వారికి తిండి, బట్ట, విద్య, వసతిని కల్పించి, క్రమశిక్షణతో కూడిన బ్రతుకును కల్పించడం జరుగుచున్నది. అదేవిధంగా మన ఆశ్రమములో / అంగవికలాంగుడైన బాలుడు మరియు ఒక అంధుడు, 4గురు ముసలి వారు జీవిస్తున్నారు. వీరికి తిండి, బట్ట వసతి కల్పించినాను. ఇది నాకు కష్టసాధ్యమైన పనే. కాని నాకు కలిగిన దానిలో కొంతనైనా చేయగలుగుతున్నాను.

ఈ విషయంలో పొన్నూరు యం.ఆర్.ఓ గారు, సి.ఐ గారు మరియఉ పట్టణంలోని టీచర్సు అలాగే వ్యాపార వేత్తలు, గుర్తించి సహకరిస్తున్నారు. అందువలన దయార్థ హృదయులైన మీరు కూడా మీ శ్రేయోభిలాషులకు, స్నేహితులకు, బంధువులకు ఈ విషయాన్ని చెప్పి సహకరించే విధముగా చేయగలరని నమ్ముతూ మీ ముందు పెడుతున్నాను. ఇది త్వరలో ఇంకా చాలామందికి ఆశ్రయం కల్పించడానికి, మీలాంటి మహనీయులు ముందుకు రావాలని ఆ ఆకాంక్ష మరియు ప్రార్థన.

ఈ ఆశ్రమము మనది, మనందరిది
బ్రతుకు , బ్రతికించు, అక్షర జ్యోతిని వెలిగించు.

ఇట్లు,
సేవకుడు, పల్నాటి అంతోని స్వామి, యం.ఏ.
సెల్ 9441065630

అడ్రస్సు
అమ్మ సేవానిలయం
రి.జి.నెం. 404/4
20వ వార్డు, పొన్నూరు (పోస్టు)
గుంటూరు జిల్లా
ఏ.పి - 522 124.

సలహాదారులు
1. దాసరి సోమయ్య గారు, రిటైర్డ్ మాస్టర్
2. యస్.కె.నాయబ్ రసూల్‌గారు,
గోల్డెన్ టైలర్స్